# 2

# పాతచీర

(ఆధునిక జీవనం అన్ని సంబంధాలను తెంపేస్తోంది. మనిషి మనిషికి మధ్య కనిపించని అగాధాలను సృష్టిస్తోంది. కాదంటే కొందరు మిత్రులే తప్ప చుట్ట పక్కాలంటే ఎవరో పిల్లలకు తెలియని దశ వచ్చేసింది. బంధుత్వాలేకాదు అత్తా మామలన్నాకూడా కంటగింపయ్యింది. వారికి అపురూపమైన వస్తువులు పనికిరాని వయ్యాయి. ఈ క్రమంలో దెబ్బతింటున్న మానవ సంబంధాలను ఆర్ధ్రంగా ఆత్మీయంగా వ్యక్తం చేసిన కథ 'పాత చీర')

– ఎడిటర్ ఆదివారం వార్త

నెల రోజులుగా చుట్టాల తాకిడి. రాజేశ్వరమ్మకు ఊపిరి సలపకుండా ఉంది. మూడో కూతురు లావణ్య రెండో ప్రసూతికని యింటికొచ్చిన కాన్నించి ఈ తాకిడి మొదలైంది. పి.జి. చేస్తున్న నాలుగో కూతురు వనజ పెళ్ళి చూపుల పేర బంధువుల తాకిడి యింకా సాగుతూనే ఉంది.

లావణ్య ఆసుపత్రిలో ప్రసవించింది. చిన్నాపరేషను చేసారు. పెద్ద కూతురు విజయ అత్తగారు....చూసి పోవడానికి వచ్చి రెండు రోజులుంది. రెండో వియ్యంకుడు అలా వచ్చి యిలా వెళ్ళాడు. రాజేశ్వరమ్మ తమ్ముల్లు, మరదళ్ళు ఓ పూట ఉండి వెళ్ళారు.

ఎంతో దూరం నుండి రాజేశ్వరమ్మ మేనమామ, చిన్నమామ, మేనత్తలు వచ్చారు. రాజేశ్వరమ్మ కూతురుతో ఆసుపత్రిలో ఉండిపోయింది. వాళ్ళు తొలుత యింటికి వెళ్ళారు.

ఇంట్లో రెండో కోడలు కళావతి వాళ్ళను గుర్తు పట్టలేకపోయింది. కనీసం మంచి నీళ్ళయినా యివ్వలేదని, కూర్చొమ్మనలేదని బాధపడ్డారు. ఆసుపత్రి

